ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి దినపత్రిక 21 వసంతాలు పూర్తి చేసుకొని 22వ వసంతంలోకి
అడుగిడుతున్న శుభ సందర్భంగా...వార్షికోత్సవ శుభాకాంక్షలు
గూడూరు మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు
దీపావళి శుభాకాంక్షలు
ఎస్.శ్వేత
తహసీల్దార్ - గూడూరు
G. మల్లయ్య
MRI-గూడూరు
MD. షబానా భాను
ARI-గూడూరు
జి.కోమల
డిప్యూటీ తహసీల్దార్, గూడూరు
తహసీల్దార్ కార్యాలయం - గూడూరు, జిల్లా : మహబూబాబాద్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
గురువారం 17 అక్టోబరు 2024

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి దినపత్రిక 21 వసంతాలు పూర్తి చేసుకొని 22వ వసంతంలోకి అడుగిడుతున్న
శుభ సందర్భంగా...వార్షికోత్సవ శుభాకాంక్షలు..
గూడూరు మండల రైతులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు దీపావళి శుభాకాంక్షలు
O. వినయ్
AEO-గూడూరు
K. అలేఖ్య
AEO-భూపతిపేట
E. సుస్మిత
AEO-పొనుగోడు
M. మనోజ్
AEO-బొద్దుగొండ
M. మధు
AEO-గుండెంగ
అబ్దుల్ మాలిక్
వ్యవసాయ శాఖ మండల అధికారి, గూడూరు
వ్యవసాయ శాఖ మండల కార్యాలయం
గూడూరు, జిల్లా మహబూబాబాద్



పేదల బతుకుల్లో వెలుగులేవీ?



నేడు అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం

- రోజులు మారుతున్నా వీడని పేదరికం
- ఇప్పటికీ కూడు, గూడు కోసం లక్షలాది కుటుంబాల తండ్లాట
- పెరగని తలసరి ఆదాయం.. ఫలితమివ్వని పథకాలు
- పేదరిక నిర్మూలనకు పలు కార్యక్రమాల అమలు
- మహిళల భాగస్వామ్యంతో స్వయం సహాయక సంఘాలు

రోజులు గడిచిపోతున్నాయి.. ప్రభుత్వాలు మారుతున్నాయి.. సాంకేతికంగానూ ఎన్నో విప్లవాత్మక మార్పులు.. ఆర్థిక సంస్కరణలు వస్తున్నాయి. కానీ పేదల బతుకుల్లో మాత్రం వెలుగులు నిండటం లేదు. పేదరిక నిర్మూల కోసం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా ఫలితమివ్వక.. తలసరి ఆదాయం పెరగక.. ఆర్థికంగా అట్టడుగున ఉండే కుటుంబాలు అక్కడే ఉండిపోతున్నాయి. ఇప్పటికీ కూడు, గూడు కోసం నిరంతరం శ్రమిస్తున్న లక్షలాది కుటుంబాలే ఇందుకు నిదర్శనం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సామాజిక ఆర్థిక సర్వే ఫలితాలు కూడా ఇదేచెప్పాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2011 నాటి సర్వే నాటికి.. నేటికీ పరిస్థితుల్లో అంతగా మార్పులేమీ లేవన్నది స్పష్టమైంది.

MEPMA (TS) SERP

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేదరికం..	గ్రామాల్లో 37.6 శాతం	పట్టణ ప్రాంతాల్లో 25.4 శాతం

ఇటీవలి రాష్ట్ర సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం

జిల్లా	తలసరి ఆదాయం	స్థానం
జయశంకర్ భూపాలపల్లి	రూ. 2,71,555	5
వరంగల్	రూ. 2,22,628	15
జనగామ	రూ. 2,17,277	19
మహబూబాబాద్	రూ. 1,99,588	22
ములుగు	రూ. 197,539	25
హనుమకొండ	రూ. 1,86,784	30

గ్రామీణ ప్రాంతాల్లో 37.6 శాతం, పట్టణ ప్రాంతాల్లో 25.4శాతం మంది పరిస్థితి 'పైన పటారం.. లోన లొటారం' అన్న చందంగా ఉందని వెల్లడైంది. గత దశాబ్దకాలంలో పట్టణాల్లో పెరిగిన మురికివాడల సంఖ్యే ఇందుకు ఉదాహరణగా కనిపిస్తోంది. అయితే 2011-12 జనగణన నాటి పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం పేదరికం స్థాయిలు కాస్త తగ్గినట్టు స్పష్టమవుతోంది.

- హనుమకొండ, ఆంధ్రజ్యోతి

7

విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



మానుకోటలో సీఎం కప్ క్రీడాజ్యోతితో ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్, ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు, యువకులు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యతను సాధించి, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని క్రీడాకారులను పల్లె నుంచి ప్రపంచ చాంపియన్‌లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ -2024 టార్చ్ ర్యాలీని బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య స్వాగతం పలికి, జెండాఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వ సూచనలతో స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్-2024 పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం కల్పించాలన్న ఉద్దేశంతో టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువత క్రీడల్లో సత్తాచాటేందుకు ముఖ్యమంత్రి కప్ మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం కప్ నోడల్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ కన్నం మధు, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్‌కుమార్, గోకుల్‌రతన్‌కుమార్‌బోస్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి..

సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ వసతిగృహాలు, సదరం క్యాంపుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సంబంధిత వార్డెన్‌లు, ప్రిన్సిపాల్‌లు నిత్యం విద్యార్థులను గమనిస్తూ వారికి కావాల్సిన వసతులు కల్పించాలని సూచించారు. పండగ సెలవులు ముగిసినందున విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో, అధికారులు మధుసూదన్‌రాజు, డాక్టర్ మురళీధర్, డాక్టర్ శ్రీనివాస్, డీఈవో రాజేశ్వర్, నర్మద, పాల్గొన్నారు.

ఆర్టీసీకి 15 రోజుల్లో 28.55లక్షల ఆదాయం

మానుకోట డీఎం శివప్రసాద్



మహబూబాబాద్‌టౌన్, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మ, దసరా పర్వదినాల సందర్భంగా ప్రత్యేక బస్సులు నడిపి ప్రయాణికులను గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చి వరంగల్ రీజియన్‌లో మహబూబాబాద్ డిపో ఆదాయంలో 2వ స్థానాన్ని సాధించినట్లు స్థానిక డీఎం ఎం.శివప్రసాద్ బుధవారం తెలిపారు. 15 రోజుల్లో 96 ప్రత్యేక బస్సుల 33,842 మంది ప్రయాణించగా, తద్వారా రూ.28,55,055ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈనెల 1న రూ.1,53,533, 2న రూ.2,11,781, 3న రూ.2,57,599, 4న రూ.1,94,888, 5న రూ.1,70,660, 6న రూ.2,01,751, 7న రూ.2,44,240, 8న రూ.1,97,428, 9న రూ.1,20,961, 10న రూ.1,05,337, 11న రూ.1,81,875, 13న రూ.1,68,200, 14న రూ.4,00,301, 15న రూ.2,46,501 వెరసి మొత్తంగా రూ.28.55 లక్షల ఆదాయం మానుకోట డిపోకు వచ్చినట్లు చెప్పారు. ప్రత్యేక బస్సులు నడిపి అధిక ఆదాయం రావడానికి కృషి చేసిన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

కల్లుగీత కార్మికులకు రక్షణ కవచంలా కాటమయ్య కిట్లు

మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ) కిట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కల్లుగీత కార్మికులకు రక్షణ కవచంలా కాటమయ్య కిట్లు దోహదపడుతాయని స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ కిట్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో అనేక మంది ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోయారని, దానిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రప్రభుత్వం గీత కార్మికులకు సెఫ్టీకిట్లను అందిస్తుందని చెప్పారు. తొలివిడతలో 104 మందికి అందించినట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ కల్లుగీత కార్మికుడికి కిట్ అందచేస్తామని తెలిపారు. కుల వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నివర్గాలను అన్నిరంగాల్లో ప్రగతి పథంలో నడిపించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలు రచిస్తున్నారని వివరించారు. ప్రజలందరికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని చెప్పారు. కాగా, కల్లుగీత కార్మికుడు యమగాని వెంకన్న కిట్ ఉపయోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్‌కుమార్, బీసీ సంక్షేమశాఖ అధికారి నర్సింహాస్వామి కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, బండారు వెంకటన్న రాజుగౌడ్, చిట్టి వెంకటేశ్వర్లు, అంబటి మహేందర్‌రెడ్డి, బోడ రవినాయక్ పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 3 శాతానికి తగ్గించాలి

- గిరిజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరునాయక్

8

WANTED
ENGLISH TEACHER
A reputed English Medium High School in Hanumakonda required ENGLISH Teacher to Teach 6th and 7th Classes.
Preference will be given to experienced candidates.
Attractive Salary
Contact Immediately
9246986706

రాష్ట్రంలో ప్రభుత్వపాలన అస్తవ్యస్తం

- మహిళలకు రక్షణ లేకుండాపోయింది
- రైతులకు రుణమాఫీ చేయడంతో సర్కారు విఫలం
- ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యవతిరాథోడ్

డోర్నకల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ఆరోపించారు. డోర్నకల్ మునిసిపల్ కేం ద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గురుకుల పాఠశాలల భవనాలకు కనీసం నెలనెలా అద్దె కూడా చెల్లించలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉందన్నారు. రాష్ట్ర నడిబొడ్డున మహిళ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై ఆటోవాల అత్యాచారం చేశాడని, తెలంగాణలోని జిణ శాంతి భద్రతలు ఎలాఉన్నాయో ఈ ఘటన రుజువుచేస్తోందన్నారు. మహిళలకు, విద్యార్థినులకు రక్షణ లేకుం డాపోయిందని, గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో షీటీమ్‌లను ఏర్పాటు చేసి, ఆకతాయిల ఆట కట్టించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తవుతున్నప్పటికి ఒక్క అభివృద్ధి కార్యక్రమాలకు కనీసం శిలాఫలకాలు వేసిన దాఖలాలు కూడాలేవని విమర్శించారు. రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పుడు వేస్తారో కూడా తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. డోర్నకల్ పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, మహ బూబాబాద్ మాజీ ఏఎంసీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, కౌన్సిలర్లు పోటు జనార్దన్, బోరగళ్ల శరత్‌బాబు, నాయకులు మన్నుపాట్నీ, యశోదర్ జైన్, కొత్త వీరన్న, కందుల మధుసూదన్, మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు మారబోయిన రాంభద్రం, పాండునాయక్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

గార్ల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మర్రిగూడెం సమీపంలోని శ్రీవేట వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకన్నుల పండువగా జరిగింది. ముందుగా ఆలయ ప్రాంగణంలో వేదపండితులు వేదపారాయణం, యాగశాలలో ప్రాణప్రతిష్ఠ హోమములు, విశేష పూజా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య-లక్ష్మి దంపతులు ధ్వజస్తంభానికి నవ ధాన్యాలు నవ రత్నాలు, సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాగా, మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో యంత్రాలను ప్రతిష్ఠించి, ధ్వజస్తంభాన్ని ప్రాణప్రతిష్ఠి గావించారు. భక్తులు పూజలు జరిపారు. పీఏసీఎస్ ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, రైల్వే మాజీ ఉన్నతాధికారి భూక్యా కస్నానాయక్, ఆలయ ఈవో సమత, పుల్లఖండం రమేష్ బాబు, పుల్లఖండం వేణుగోపాల్, శ్రీనివాస్ గుప్తా, కనకశేఖరం, కందునూరి ఉపేందర్, పర్చూరి కుటుంబరావు, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రాములునాయక్, మల్లం నరేందర్, జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎన్నారై పులి గోపాల్‌రెడ్డి, ప్రమీలారెడ్డి, అమర్‌చంద్, అర్జున, ఆలయ అర్చకులు రాముస్వామి, అచ్చుత్ స్వామి పాల్గొన్నారు.



గార్ల వేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పూజలు నిర్వహిస్తున్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

నేడు జిల్లా స్థాయి కళాఉత్సవ్ పోటీలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : గుమ్ముడూరు ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో గురువారం జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తునట్లు జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్ బుధవారం తెలిపారు. ఈ పోటీల్లో అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 9,10,12,12 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఇందులో వోకల్ మ్యూజిక్, ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్, డాన్స్ డ్రామా, విజువల్ ఆర్ట్స్, స్టోరీ టెల్లింగ్ పోటీలు ఉంటాయని తెలిపారు. వివరాలకు సెల్: 98661 08880, 98495 98281, 90529 80678లను సంప్రదించాలన్నారు.

అమృతమూర్తికి
చతుర్థ వర్ధంతి నివాళులు



శ్రీమతి నామ వరలక్ష్మి గారు
W/o నామ ముత్తయ్య గారు (లేటు)
మాజీ చైర్‌పర్సన్: నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్, ఖమ్మం
మరణం: 01-10-2020 (91 సం॥లు)
అమ్మ అన్న పదానికి.. అచ్చమైన అనురాగానికి..!
అమృతతుల్యమైన అర్థం.. మీ ఆదర్శ వ్యక్తిత్వం..!!
బిడ్డలను ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దిన మీ మూర్తీమత్వం అందరిని ఒకే మాటపై నిలిపి..
ఒకే బాటలో నడిచేలా మలిచిన మీ పెంపకం, మీ మార్గదర్శకం పదుగురికి ఆదర్శణీయం..
ఆచరణీయం.. చిరస్మరణీయం శ్రీమతి నామ వరలక్ష్మి గారికి
చతుర్థ వర్ధంతి నివాళులు అర్పిస్తూ.. బాధాపూరితులైన మా ప్రియతమ
శ్రీ నామ నాగేశ్వరరావు, శ్రీ నామ రామారావు, శ్రీ నామ సీతయ్య, శ్రీ నామ కృష్ణయ్య గార్లకు
మరియు వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.
సిబ్బంది మరియు చెరకు రైతులు
MADHUCON
మధుకాన్ షుగర్ & పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
అమ్మగూడెం (పోస్టు), రాజేశ్వరపురం, నేలకొండపల్లి (మం.), ఖమ్మం జిల్లా.





లక్నవరం ఎకోపార్కు ఎదుట ట్రెయినీ ఎఫ్‌బీవోలు

లక్నవరాన్ని సందర్శించిన ట్రెయినీ ఎఫ్‌బీవోలు

గోవిందరావుపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్నవరం సరస్సును దూలపల్లి ఫారెస్ట్ అకాడమీ నుంచి 35 మంది ట్రెయినీ ఫారెస్టు బీట్ ఆఫీసర్లు (ఎఫ్‌బీవో) బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు సరస్సు పరిసరాల్లో ఎనిమిది కిలోమీటర్ల ట్రెక్కింగ్, క్యాంపింగ్‌సైట్, స్లూస్ పాయింట్‌ను పరిశీలించారు. అదేవిధంగా ఎకో పార్కులో ఉన్న వివిధరకాల చెట్లు, తెల్లపునికి, నీటికానుగ వంటి వాటిపై పస్రా ఎఫ్ఆర్‌వో మాధవిశీతల్ వివరించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అకాడమీ ఎఫ్‌బీవో ట్రెయినీ కోఆర్డినేటర్ ఎం.వంశీకృష్ణ, పస్రా అటవీశాఖ అధికారులు వేణుగోపాల్‌రెడ్డి, టి.దీప్‌లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లికుదురుకు చేరుకున్న సీఎం కప్ కాగడ ర్యాలీ



సీఎం కప్ కాగడ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు విద్యార్థులు

నెల్లికుదురు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : సీఎం కప్ 2024 కాగడ ర్యాలీ మహబూబాబాద్ నుంచి నెల్లికుదురుకు బుధవారం చేరుకుంది. పాఠశాల విద్యార్థులు అధికారులు, రాజకీయనాయకులు, క్రీడాకారులు ర్యాలీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు జాతీయ స్థాయిక్రీడలలో రాణించడానికి సీఎం కప్ ఉపయోగ పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంత యువకులలో దాగిఉన్న క్రీడనైపణ్యాలను వెలికి తీయడానికి సీఎం కప్ దోహదపడుతుందన్నారు. త్వరలో నిర్వహించే సీఎం కప్‌కు క్రీడకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై సీహెచ్ రమేష్‌బాబు, ఎంఈవో రాందాస్, పెటాటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెడుపల్లి ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు కొమ్ము రాజేందర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌చందర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సత్యనారాయణ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుతో చిన్నారి మృతి



శ్రీయాన్షి (ఫైల్)

జమ్మికుంట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి గుండెపోటుతో మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకోగా బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి రాజు - జెమున దంపతులకు శ్రీయాన్షి (04) ఉన్నారు. జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ భార్యాపిల్లలతో ఇక్కడే నివాసం ఉంటున్నారు.

పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చిన్నారి ఎల్‌కేజీ చదువుతోంది. ఎప్పటిలాగే మంగళవారం ఉదయం నిద్రలేచిన తర్వాత పాఠశాలకు వెళ్లేందకు రెడీ అవుతోంది. అప్పటి వరకు ఎంతో చలాకీగా ఉన్న చిన్నారి ఒక్కసారిగా కింద పడిపోయింది. ఆందోళనకు గురైన తలిదండ్రులు హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు చిన్నారి ఊపిరితిత్తుల్లో ఒక లేయర్ ఏర్పడిందని, దాని వల్ల శ్వాస సరిగా ఆడక గుండెపోటు వచ్చి మృతి చెందిందని నిర్ధారించారు. అప్పటి వరకు కళ్ల ముందు కదలాడిన తమ కుమార్తె ఇక తిరిగి రాని లోకాలకు వెళ్లిందంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు అక్కడున్న వారందరినీ కలిచివేసింది.

ఇఫ్టూ విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

ఇనుగుర్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈనెల 20న ఇఫ్టూను టీయూసీఐలో విలీన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఇనుగుర్తి జీపీ ఆవరణలో బుధవారం ఇఫ్టూ జిల్లా నాయకుడు కందాల రంగయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాములు, యాకలక్ష్మి, ఉమ, ప్రసాద్, ఎల్లయ్య, శ్రీను, పార్వతమ్మ పాల్గొన్నారు.



WANTED

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్స్ అర్జెంటుగా కావలెను. జీతం॥ 8000/-, 10,000/- . సం॥ప్ర॥ 8688072125.

AJW-199337

PLOT FOR SALE

★ భువనగిరి Hotel Vivera ప్రక్కన 92 ఎకరాల మెగా వెంచర్‌లో YTDA Approved plots అమ్మబడును. బ్యాంక్ లోన్ కలదు. గజం రూ.16500/- మాత్రమే. Contact : 8074634557

AJH-002640

WANTED

★ మా ఇంట్లో ఉంటూ ఇద్దరు పిల్లల్ని చూస్తూ ఇంట్లో పనులు చేసే ఆయమ్మ కావలెను భోజనం, వసతి సౌకర్యం కలదు. సం॥ప్ర॥ 9849493190

AJW-199336

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సూపర్ వైజర్స్, సెక్యూరిగార్డ్స్. అర్జెంటుగా కావలెను. జీతం॥ 12,000/- ,14,000. 8గం॥, 12గం॥ కలవు. సం॥ప్ర॥ 9440414616

AJW-199338

WANTED

★ మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సం॥ప్ర॥ 8247771016, 8247771525

AJW-3954

తెలుగు వాటర్ అలారం

★ తెలుగు వారి కోసం తెలుగు & ఇంగ్లీషు భాషలో వాటర్ ట్యాంక్ నిండిన ది. మోటర్ ఆఫ్ చేయండి అని చెబుతుంది. రూ॥950/- సం॥గ్యా సెల్॥ 8464856262.

AJW-3773

WANTED

★ HNKలోని ప్రముఖ అఫీస్ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స (M/F). కావలెను. నో టార్గెట్స్ సం॥ప్ర॥8919864430

AJW-199373

హేము బ్యూటీపార్లర్ & బోటిక్

★ పార్లర్‌లో పనిచేయుటకు బ్యూటీషియన్ కావలెను. బోటిక్‌లో పనిచేయుటకు కటింగ్ & స్టిచింగ్ మాస్టర్స్ కావలెను. NGO's Colony, HNK సం॥ప్ర॥ 9182900512, 8919895102.

AJW-188300

WANTED

★ ప్రముఖ ISO సర్టిఫికెట్ గల కంపెనీలో పని చేయుటకు మేనెజర్స్, జనరల్ మేనెజర్స్ స్త్రీలు/పురుషులు కావాలెను. ప్రతి నెల లక్ష ఇన్‌కం VRS రిటైర్మెంట్ వారికి కూడా ప్రాధన్యత. సం॥ప్ర॥ 9866137009

AJW-199112

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

3+2 స్కీం కలదు

పట్టు వదలకుండా కేంద్రంతో పోరాడతాం

- మహాజాతరకు జాతీయ హోదా తెస్తాం
- మంత్రి సీతక్కతో కలిసి మేడారం శాశ్వత అభివృద్ధికి కృషి
- దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ
- కుటుంబ సమేతంగా వనదేవతల దర్శనం

మేడారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టు వదలకుండా కేంద్రంతో పోరాడి అతిపెద్ద గిరిజన కుంభమేళ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయహోదా సాధించి తీరుతామని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం ఆమె తన భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్‌తో కలిసి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలోని వనదేవతల గద్దెలను దర్శించుకున్నారు. మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణ పుట్టువెంట్రుకల మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, మేడారం కార్యనిర్వహణ అధికారి రాజేంద్రం, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, పూజారులు కాక సారయ్య కొక్కెర కృష్ణయ్య ఘన స్వాగతం పలికారు. గద్దెల వద్దకు చేరుకున్న మంత్రి, కుటుంబ సభ్యులు వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో అధికారులు, పూజారులు మంత్రి సురేఖకు అమ్మవార్ల పట్టు వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

అనంతరం గద్దెల ప్రాంగణం వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిబాటలో నడుస్తోందని, రాష్ట్రం ఆర్థిక కష్టాలను గట్టెక్కాలని అమ్మవార్లను ప్రార్థించామన్నారు. రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీతోపాటు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆశయాల సాధనకు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని కోరుకున్నానన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తొలి మహాజాతరను వైభవంగా జరిపించామన్నారు. మంత్రి సీతక్కతో కలిసి మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీసు, దేవాదాయ, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.



కొండా దంపతులకు ప్రసాదాలు అందిస్తున్న పూజారులు

జనగామ మైనింగ్ ఏడీ సస్పెన్షన్

- రూ.5.12 కోట్ల సీనరేజీ ఛార్జీల రద్దు
- మహబూబ్‌నగర్‌లో పనిచేసిన సమయంలో ప్రైవేటు సంస్థకు లబ్ధి
- విచారణ చేసి చర్యలు తీసుకున్న అధికారులు

జనగామ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రైవేటు సంస్థకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించిన జనగామ జిల్లా గనులు, భూగర్భశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కుమార్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. గతంలో ఆయన మహబూబ్‌నగర్ జిల్లా ఏడీగా పనిచేసిన సమయంలో వారాహి అనే సంస్థకు అనుకూలంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వానికి రావాల్సిన రూ.5.12 కోట్ల సీనరేజీ ఛార్జీలను రద్దు చేశారన్న ఆరోపణలపై ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. వివరాల్లోకెళితే... మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని 118/పి సర్వేనంబర్‌లో వారాహి సంస్థ వెంచర్‌ను అభివృద్ధి చేసింది. ఈ క్రమంలో సంస్థకు చెందిన వ్యక్తులు పెద్ద మొత్తంలో బయటి నుంచి మట్టిని తీసుకువచ్చి ఆ స్థలంలో ఉన్న కాలువను పూడ్చివేసి కాలువ దిశను మళ్లించారు. దీనిపై ఈ ఫిబ్రవరి నెలలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి జరిగిన వ్యవహారాన్ని బయట పెట్టారు. దీంతో అప్పట్లో మీడియాలో కథనాలు సైతం వచ్చాయి.

స్పందించిన అప్పటి మహబూబ్‌నగర్ ఏడీ విజయ్‌కుమార్ అక్రమంగా మట్టి తరలించారన్న కారణంతో రూ.5.12 కోట్ల సీనరేజీ ఛార్జీలు చెల్లించాలని వారాహి సంస్థకు నోటీసులను జారీ చేశారు. కాగా.. విజయ్‌కుమార్ మహబూబ్‌నగర్ నుంచి జనగామకు బదిలీ కాగా దానికి ఒక్క రోజు ముందే గతంలో తాను ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేశారు. వారాహి సంస్థ రూ.5.12 కోట్ల సీనరేజీ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదంటూ గతంలో తాను ఇచ్చిన ఉత్తర్వులనే రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మట్టిని బయట నుంచి అక్రమంగా తరలించలేదని, అక్కడ ఉన్న మట్టినే తవ్వి పోశారని రద్దు ఉత్తర్వుల్లో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కాగా.. దీనిపై సమగ్ర విచారణ జరపాలంటూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మహబూబ్‌నగర్ ఆర్డీవో నవీన్, ఇరిగేషన్ ఈఈ ఉదయ్‌శంకర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కృష్ణారావు, మైనింగ్ డీడీ నర్సింహారెడ్డితో కూడిన ఫోర్‌మెన్ కమిటీని కలెక్టర్ నియమించారు. విచారణ చేసిన ఫోర్‌మెన్ కమిటీ మట్టి తరలింపులో అక్రమాలు జరిగాయని నిర్ధారించారు. అక్కడ ఉన్న మట్టి, బయట నుంచి తెచ్చి పోసిన మట్టి రంగు వేర్వేరుగా ఉండడాన్ని అధికారులు గుర్తించారు. దీనిపై ఫోర్‌మెన్ కమిటీతో పాటు మహబూబ్‌నగర్ కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఈ నివేదిక ఆధారంగా ఏడీ విజయ్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ గనుల శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జనగామ ఇన్‌చార్జ్ ఏడీగా రాఘవరెడ్డి

జనగామ గనుల శాఖ ఇన్‌చార్జ్ ఏడీగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏడీ రాఘవరెడ్డికి ప్రభుత్వం బాధ్యతలను అప్పగించింది. జనగామ మైనింగ్ ఏడీగా పనిచేస్తున్న విజయ్‌కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో ఆయన స్థానంలో రాఘవరెడ్డికి బాధ్యతలను ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు జనగామ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించాలని గనుల శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్ ఆదేశించారు.

రూ.3.10 లక్షల నగదు అపహరణ

పట్టపగలే బైక్‌లో నుంచి డబ్బులు ఎత్తుకెళ్లిన దొంగలు



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న సీఐ వేణు, సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కనురెప్పపాటులో బైక్‌లో నుంచి గుర్తుతెలియని దొంగలు రూ.3.10లక్షల నగదు ఎత్తుకెళ్లిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు, పోలీసులు తెలిపిన ప్రకారం... జిల్లాలోని జఫర్‌గఢ్ మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన మంద రాజు అనే రైతు ఇటీవల ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో కొత్తగా క్రాప్ లోను తీసుకోవడానికి శివునిపల్లి బరోడా బ్యాంకు వచ్చాడు. రూ.1.10లక్షల రుణంకు సంబంధించిన డబ్బులు తీసుకున్నాడు. అక్కడి నుంచి నేరుగా యూనియన్ బ్యాంకు(ఆంధ్ర బ్యాంకు)కు వచ్చి బంగారం కుదువబెట్టి రూ.2లక్షలు లోను తీసుకున్నాడు. రెండు బ్యాంకులలో తీసుకున్న నగదు మొత్తం రూ.3.10లక్షల నగదును ప్లాస్టిక్ కవర్‌లో పెట్టుకొని తన బైక్ కవర్‌లో పెట్టుకున్నాడు.

మంద రాజు ఇంటికి వచ్చే క్రమంలో బుక్‌స్టాల్‌లో నోట్ పుస్తకాలు తేవాలని కుమార్తె కోరగా యూనియన్ బ్యాంకు వద్ద నుంచి సుమారు 200 మీటర్ల దూరం వచ్చి బుక్ స్టాల్ వద్దకు చేరుకుని బైక్‌ను నిలిపాడు. స్టాండ్ వేసి అడుగు ముందుకు వేసే క్రమంలోనే రెప్పపాటులో బ్లాక్ స్కూటీపై ఇద్దరు గుర్తు తెలియని దొంగలు వచ్చి బైక్‌లో నుంచి డబ్బుల కవర్ తీసుకొని ఉడాయించారు. బాధితుడు లబోదిబోమంటూ దొంగల బైక్ వెంట పరుగెత్తినా లాభం లేకుండా పోయింది. అక్కడున్న వారు వెంటనే పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేయడంతో సీఐ జి.వేణు ఆధ్వర్యంలోని పోలీసు సిబ్బంది సంఘటన స్థలం వద్దకు చేరుకొని సమీపంలోని దుకాణాలలో గల సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు.

కాగా, డివిజన్ కేంద్రంలోని ఆంధ్ర బ్యాంకు సమీపంలో గుర్తు తెలియని ఐదుగురు వ్యక్తులు చోరీకి పాల్పడేందుకు ఉదయం నుంచి కాపుకాసినట్లు సమాచారం. బాధితుడు మంద రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.వేణు తెలిపారు.



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

మేడారంలో భక్తుల సందడి

మేడారం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు బుధవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. అమ్మవార్ల గద్దెలకు చేరుకొని పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, బెల్లం, చీరె సారెలు సమర్పించారు. కోరికలు తీరాలని మొక్కులు, ముడుపులు ముట్టజెప్పారు. సుమారు ఐదు వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

ఆర్ఎంపీ వైద్యుడిపై కేసు నమోదు

నర్సింహులపేట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్న ఓ ఆర్ఎంపీ వైద్యుడిపై కేసు నమోదైన ఘటన నర్సింహులపేట మండలంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. నర్సింహులపేట మండలంలోని జయపురం గ్రామానికి చెందిన ఓ ఆర్ఎంపీ వైద్యుడు నిబంధనలకు విరుద్ధంగా ప్రాక్టీస్ చేస్తూ మందులు విక్రయిస్తున్నాడనే పక్కా సమాచారంతో వైద్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా డ్రగ్ ఇనిస్పెక్టర్ ఉమారాణి సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. బుధవారం ఉదయం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆర్ఎంపీ వైద్యుని ఇంట్లో సోదారులు నిర్వహించినట్లు సమాచారం. భారీ మొత్తం లో మందులు సీజ్‌చేసి, ఆర్ఎంపీ వైద్యుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉమారాణిని చరవాణిలో వివరణ కోరేందుకు ప్రయత్రించగా.. అందుబాటులో లేరు. కాగా, జయపురంలో ఆర్ఎంపీ వైద్యుని ఇంట్లో జిల్లా డ్రగ్ ఇనిస్పెక్టర్ సోదాలు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న మండలంలోని పలు గ్రామాల ఆర్ఎంపీ వైద్యులు సెటర్లు క్లోజ్‌చేసి పరారవ్వడం విశేషం.

తేనెటీగల దాడి

ఒకరికి గాయాలు

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం విలేజిలో బుధవారం వల్లందాసు ఎల్లయ్య తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయం చేను వద్దకు వెళుతుండగా మార్గమధ్యలో ఒక్కసారిగా తేనెటీగలు ఆయనపై దాడి చేశాయి. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆయన్ను తొలుత మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి అక్కడి నుంచి వరంగల్‌కు తరలించారు.

శ్రీసీతారాములను దర్శించుకున్న కుసుమాంజలి

కొత్తగూడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడలో నూతనంగా వెలసిన శ్రీసీతారాములను పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క కోడలు కుంజ కుసుమాంజలి సూర్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం దర్శించుకున్నారు. స్వామివారికి పూజలు నిర్వహించారు. కొత్తగూడ, గంగారం మండలాల్లోని ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. గుంజేడులోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోలెం అనంతరావు కూతురు శారీ ఫంక్షన్‌లోపాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో కుసుమాంజలి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలకష్టాలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, పీసీసీ సభ్యులు చల్లా నారాయణరెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్‌సింగ్, మాజీ సర్పంచ్‌లు మల్లెల రణధీర్, ఇర్ప రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, సొసైటీ డైరెక్టర్ వజ్జ జంపయ్య, నాయకులు వేణు, ఐలయ్య, సయ్యద్, పాష, వెంకన్న, సిరిగిరి సురేష్, కుమార్, శ్రీను పాల్గొన్నారు.



కొత్తగూడలో శ్రీసీతారాములను దర్శించుకుంటున్న కుంజ కుసుమాంజలి సూర్య

కొండాపై అసంతృప్తి

- టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు
- తమ నియోజకవర్గాల్లో మంత్రి సురేఖ జోక్యంపై ఫిర్యాదు
- పరకాల, వరంగల్ తూర్పులో విభేదాలపై వివరణ
- పార్టీ అంతర్గత విషయాలపై రచ్చకెక్కవద్దని టీపీసీసీ హితవు



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ వైఖరిపై పార్టీలో అసంతృప్తి మరింత పెరుగుతోంది. ఈ క్రమంలోనే ఆమెపై ఫిర్యాదుల పర్వం కొనసాగుతోంది. తమ నియోజకవర్గాల్లో తలదూర్చుతున్నారని ఎమ్మెల్యేలు, ఓరుగల్లు నేతలు అసంతృప్తితో ఉన్నారు. మంగళవారం ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షికి ఫిర్యాదు చేయగా.. తాజాగా బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి మంత్రి తీరుపై ఫిర్యాదు చేయటం కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది. ఇప్పటికే తన వ్యాఖ్యలతో రాష్ట్రవ్యాప్తంగా వివాదస్పదంగా మారిన మంత్రి సురేఖ, సొంత జిల్లాలోని సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటుండటం రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

ఎమ్మెల్యేల తిరుగుబాటు బావుటా..

మంత్రి కొండా సురేఖపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీతో పాటు ముగ్గురు డీసీసీ అధ్యక్షులు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, కీలక నేతలు రెండు రోజులుగా వరుస ఫిర్యాదులు చేస్తున్నారు. మంగళవారం ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షిని కలిసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షులు మంత్రి సురేఖ తమ నియోజకవర్గాల్లో తల దూర్చటమే కాకుండా, నామినేటెడ్ పదవులు కూడా తన అనుచరులకు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి.. మంత్రి వైఖరితో పార్టీ తీవ్రంగా నష్టపోతోందని వివరించినట్టు సమాచారం. తమ నియోజకవర్గాల్లోని దేవాలయాల కమిటీలను కూడా తాము సూచించిన వారికి ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం అధిష్ఠానం చేరికలను ప్రోత్సహిస్తే, పార్టీలో చేరిన వారిని లక్ష్యంగా చేసుకుని కొండా దంపతులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నట్టు సమాచారం.

అలాగే పరకాల నియోజక వర్గంతో సంబంధం లేకపోయినా కావాలనే జోక్యం చేసుకుని, వర్గవిభేదాలను ప్రోత్సాహిస్తున్నారని, మంత్రి స్థాయిలో ఉండి గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్‌హెచ్‌వో సీట్లో కూర్చోవటం, దసరా మరుసటి రోజు ధర్మారం వద్ద ధర్నా చేయటం లాంటి వాటితో ప్రజల్లో పార్టీపై వ్యతిరేకత రావడానికి కారణమవుతున్నారని వివరించినట్టు తెలుస్తోంది. ఇందుకు స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ సీఎంతో చర్చించిన అనంతరం మంత్రితో కూడా మాట్లాడుతామని, భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చినట్టు సమాచారం. పార్టీ అంతర్గత విషయాలపై రచ్చకెక్కవద్దని, అంతర్గతంగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, కింది స్థాయి క్యాడర్ రెచ్చకొట్టే వాఖ్యలు చేయకుండా సమన్వయంతో పని చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు వారికి సూచించినట్టు తెలిసింది.

కొండాపై ఫిర్యాదు వెనుక ఉన్నదెవరు?

మంత్రి సురేఖ వైఖరిపై కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయడం వెనుక ఎవరున్నారు? ఆ పెద్ద తల ఎవరనే చర్చ జరుగుతోంది. గీసుగొండ ఘటన తరువాత ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలందరిని ఏకతాటిపైకి తీసుకొవచ్చి, సురేఖపై ఫిర్యాదు చేయించేంత సాహసం ఎవరు చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పరకాల, వరంగల్ పశ్చిమ, స్టేషన్‌ఘనపూర్, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో కొండా దంపతులు కొంత జోక్యం చేసుకున్న సంఘటనలున్నాయని, కానీ మరికొన్ని నియోజకవర్గాలకు ఏ మాత్రం సంబంధం లేకపోయినా మంత్రిపై ఫిర్యాదుకు ఆ ప్రాంత నేతలు ఎలా వచ్చారని కొండా వర్గీయులు ఆరా తీస్తున్నట్లుగా సమాచారం. వివాదాలకు చాల దూరంగా ఉండే ఓ ఎమ్మెల్యే కూడా అధిష్ఠానాన్ని కలిసిన వారిలో ఉండటం చర్చనీయాంశంగా మారింది. చివరకు ఓరుగల్లు రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ లక్ష్యంగా జరుగుతున్న పరిణామాలు ఎటు దారితీస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

బైక్ కొనివ్వలేదని యువకుడి ఆత్మహత్య



కుమారస్వామి(ఫైల్)

ఇనుగుర్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : అన్నకు బైక్ ఉందని, తనకూ బైక్ కొనివ్వాలని పట్టుబట్టి ఇంట్లో గొడవపడి క్షణికావేశంతో ఓ యువకుడు క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కాడబోయిన కుమార్ (24) ఈనెల 14న క్రిమిసంహారక మందు తాగగా, చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందాడు. కేసముద్రం ఎస్‌ఐ మురళీధర్‌రాజ్ తెలిపిన ప్రకారం. కాడబోయిన శ్రీను-సుజాత దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం. అవివాహితుడైన చిన్న కుమారుడు కుమార్ ఇంటర్ పూర్తిచేసి ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు.

ఈనెల 14న ఉదయం తనకు బైక్ కొనివ్వాలని తండ్రి శ్రీనును పట్టుబట్టాడు. పంట అమ్మిన డబ్బులు వచ్చాక కొనిస్తానని శ్రీను చెప్పినప్పటికీ కుమార్ వినకుండా గొడవపడి ఇంట్లోంచి వెళ్లిపోయాడు. అదేరోజు మధ్యాహ్నం గుంటిచెరువు వద్ద పురుగుల మందు తాగినట్లు తన అన్న సందీప్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడే ప్రైవేటు ఆస్పత్రికి మార్చారు. చికిత్సపొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వివరించారు.

'యూట్యూబ్ చానెల్‌పై చర్యలు తీసుకోవాలి'

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మున్నూరుకాపుల అస్తిత్వంపై మనోభావాలు దెబ్బతినేలా ఓ యూట్యూబ్ ఛానెల్ ప్రసారం చేయడం బాధకరమని, వెంటనే ఆ ఛానెల్ యాజమానిపై చర్యలు తీసుకోవాలని మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్, జిల్లా యువజన సంఘం అధ్యక్షుగు పిట్టల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పెండ్యాల దేవేందర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరుకాపు కులస్తులను వలసవాదులంటూ దూషిస్తూ యూట్యూబ్‌లో ప్రచారం చేయడం సరికాదన్నారు. వెంటనేఛానెల్ యాజమానిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేదాసు సుధాకర్, రావిశెట్టి చంద్రశేఖర్, మార్నేని కిరణ్‌కుమార్, శ్రీనివాస్, అవుల సతీష్, రామరాజు ఉపేందర్, చాపల వెంకన్న, ప్రవీణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

● తొర్రూరు : మున్నూరు కాపుల మనోభావాలు దెబ్బతినేలా ప్రసారం చేసిన ఓ చానల్‌పై చర్యలు తీసుకోవాలని ఆ సంఘం ఆధ్వర్యంలో ఎస్సై ఉపేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మున్నూరుకాపు సంఘ అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, భాస్కర్, శ్రీకాంత్, శివ, సునీల్, శేఖర్, గోపి, సంతోష్ ఉన్నారు.

20న ఆదర్శ రైతులకు అవార్డుల ప్రదానం

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిస్తున్న జిల్లాలోని 20 మంది ఆదర్శ రైతులను పద్మశ్రీ ఐవి.సుబ్బారావు, రైతునేస్తం 2024 పురస్కారాలను ఈనెల 20న కృష్ణాజిల్లా ఆత్కూర్‌లోని స్వర్ణభారత్ ట్రస్టులో ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా నుంచి రైతులు తరలిరావాలని రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు, తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆదర్శ రైతులకు పురస్కారాలు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనదలిచిన రైతులు సెల్ : 97053 83666, 70939 73999 నెంబర్లకు ఫోన్‌చేసి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

పేద బతుకుల్లో వెలుగులేవీ?

- రోజులు మారుతున్నా వీడని పేదరికం
- ఇప్పటికీ కూడు, గూడు కోసం లక్షలాది కుటుంబాల తండ్లాట

హనుమకొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కాలం మారుతున్నా.. పరిస్థితులు మారుతున్నా.. పేదల జీవితాలు మాత్రం మారడం లేదు. సమాజంలో ఉన్న ఆర్థిక అసమానతల జాడలు నేటికీ కనిపిస్తున్నాయి. కోట్లాది కుటుంబాలు కూడు, గూడు, గుడ్డ లాంటి మౌళిక సదుపాయాలు లేక అల్లాడుతున్నాయి. ఇప్పటికీ అనేక మంది కనీసం ఒక్క పూట కూడా కడుపునిండా భోజనం దొరక్క ఆకలితో అలమటిస్తున్నారు. తలదాచుకునేందుకు సరైన నీడ లేక వేసారిపోతున్నారు. దశాబ్దకాలంలో పట్టణాల్లో పెరిగిన మురికివాడల సంఖ్యే ఇందుకు ఉదాహరణ. అయితే జనాభ గణన జరిగిన 2011-12 సంవత్సరంతో పోల్చితే మాత్రం కొద్ది మేరకు పేదరికం స్థాయిలు కొంత మేరకు తగ్గినట్టు స్పష్టమవుతోంది. కేంద్ర ప్రభుత్వ నిర్వహించిన ఆర్థిక, సామాజిక తాజా సర్వే ప్రకారం 2011-12లో గ్రామీణ పేదరికం 39.4 శాతం, పట్టణ పేదరికం 38.1 శాతం ఉండగా 2022-23 సంత్సరం నాటికి పేదరికం 37.6 శాతం, పట్టణ పేదరికం 25.4 శాతం ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షలాది కుటుంబాల పరిస్థితి ఇంకా అట్టగునే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సర్వేలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాని మెజారిటీ ప్రజలు పేదరికంలోనే మగ్గుతున్నారు. నెలకు రూ. 10వేల కన్నా తక్కువ ఆదాయం ఉండి, పెద్దగా భూమికానీ, సొంతానికి వాహనం కానీ లేని గ్రామీణులను పేదల కింద పరిగణిస్తారు. గురువారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేదరికం స్థాయిలు, అందుకు కారణాలు, పేదరికం నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేక కథనం.

తలసరి ఆదాయంలో అట్టడుగున

ఒక దేశం లేదా భౌగోళిక ప్రాంతంలో ఒక వ్యక్తి సంపాదించిన డబ్బుకు కొలమానంగా తీసుకునే తలసరి ఆదాయం.. జనాభా జీవన ప్రమాణం జీవన నాణ్యతను అంచనా వేయడానికి ఉపయోగించబడుతుంది. అలాంటి తలసరి ఆదాయం విషయంలో ఉమ్మడి వరంగల్ మిగతా జిల్లాల కన్నా వెనుకబడి ఉంది. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర సామాజిక, ఆర్థిక సర్వే గణాంకాల ప్రకారం తలసరి ఆదాయంలో జయశంకర్ భూపాలపల్లి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా కాస్త ముందుంది. ఆ జిల్లా రూ.2,71,555తో రాష్ట్రంలో ఐదో స్థానంలో ఉండగా.. హనుమకొండ జిల్లా రూ.1,86,784తో అన్నిటికన్నా అట్టడుగున 30వ స్థానంలో ఉంది. ములుగు జిల్లా రూ. 197,539తో 25వ స్థానంలో, రూ. 2,17,277 తలసరి ఆదాయంతో జనగామ 19వ స్థానంలో ఉంది. ఇక వరంగల్ జిల్లా రూ. 2,22,628తో 15వ స్థానం, మహబూబాబాద్ జిల్లా రూ.1,99,588తో 22వ స్థానంలో ఉంది.

పేదరిక నిర్మూలన దిశగా..

గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు 2000 సంవత్సరం నుంచి ఊపందుకున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా ప్రత్యేక కార్యాచరణను చేపట్టాయి. ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తునాయి. 2000 నుంచి గ్రామీణ నిరుపేద నిర్మూలనా సంస్థ (సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పేదలను గుర్తించడం మొదలైంది. అయితే పేదలను భాగస్వామ్య పద్ధతిలో పేదల ద్వారానే గుర్తించే విధానాన్ని (పీఐపీ) అమలు చేస్తున్నారు. పేదలంటే ఎవరు? ఎలాంటి వారిని పేదలంటారు? అనేవి గుర్తించి వర్గీకరించారు. మొదటి కేటగిరి అత్యంత నిరుపేదలు, రెండోది పేదలు. మూడోది పేదలు కానివారు. మొదటి రెండు కేటగిరీలు లక్ష్యంగా ఆ కుటుంబాల్లో మహిళలందరినీ మొదట సాచురేషన్ మోడ్‌లో పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడం భాగస్వాములను చేయడం మొదలు పెట్టారు.

నేడు అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం



సంఘటితంగా సత్ఫలితాలు..

పేదరిక నిర్మూలన అనేది వ్యక్తిగతంగా కాక సంఘాల ద్వారా సంఘటితంగానే సాధ్యమవుతుంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా కార్యక్రమాలను చేపట్టాయి. కుటుంబాల్లో కీలకమైన మహిళలు లక్ష్యంగా తీసుకుని వారికి ఆర్థికంగా, సామాజికంగా సుస్థిరతను సాధించగలిగితే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్న వ్యూహంతో స్వయం సహాయ సంఘాలను ఏర్పాటు చేశారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా పది నుంచి పదహేను మంది సభ్యులతో సంఘాలను రూపొందించారు. వారిని ఆర్థిక స్వావలంబన వైపు నడిపే దిశగా ప్రోత్సహించారు. తొలుత వాడలు, ఆతర్వాత గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో సమాఖ్యలను ఏర్పాటు చేశారు. దాంతో ఆయా స్థాయిల్లో అధికారులు, కలెక్టర్లు సమావేశాలకు హాజరవడంతో సమస్యల పరిష్కారం సులువైంది. అలాగే సంఘాలు సమర్థవంతంగా పనిచేసేలా సామర్థ్యాల పెంపు శిక్షణనిచ్చారు. ఇతరులపై ఆధారపడకుండా ప్రభుత్వం అందించే సాయంతో ఆర్థిక సుస్థిరతను ఎలా సాధించాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ చర్యలతో కొంతమేర సత్ఫలితాలు వచ్చాయన్నది గణాంకాలు చెబుతున్నాయి.

పేదరిక నిర్మూలన కోసం..

గ్రామీణ పేదరిక నిర్మూలనతో పాటు పట్టణాల్లో పేదరిక నిర్మూలన కోసం పలు కార్యక్రమాలు అమలవుతున్నాయి. పట్టణపేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, స్వయం ఉపాధి కార్యక్రమం (ఎస్ఈపీ), బ్యాంకు రుణాలు, వీధి విక్రయదారుల పథకం (పీఎంఎస్‌వీఏ నిధి), ఇందిరా మహిళా శక్తి పథకం అమలు అవుతున్నాయి. వీటి ద్వారా కోట్లాది రూపాయల టర్నోవర్‌తో స్వయం ఉపాధి కల్పన జరుగుతోంది.

బ్యాంకుల అనుసంధానం

ఎంత చేసినా డబ్బులు అవసరం కనుక పేదరికం నుంచి బయటపడటానికి అవసరమైన ఉపాధి అవకాశాల కల్పనకు గాను ప్రతీ మండలానికి సీడ్ క్యాపిటల్ కింద రూ.80లక్షల వరకు ఇచ్చారు. వీటిని సంఘాలు రొటేషన్ చేసుకుంటూ సుస్థిర ఆదాయ కల్పనకు బాటలు వేసుకుంటున్నాయి. దీంతో ప్రతీ మండలం సంఘాలు రూ. 2 నుంచి రూ. 3 కోట్ల వరకు టర్నోవర్ చేసుకునే స్థాయికి చేరుకున్నాయి. కొన్ని మండలాల టర్నోవర్ అయితే రూ. 5 కోట్ల వరకు ఉంది. అయితే ఈ డబ్బుతోనే సరిపెట్టకుండా ఆర్థికంగా మరింత ముందుకు వెళ్లేందుకు వీలుగా ఈ సంఘాలను బ్యాంకులతో కూడా అనుసంధానం చేశారు. ప్రతీ సంవత్సరం ఆదాయాభివృద్ధి కోసం రూ.10కోట్ల వరకు బ్యాంకులు రుణాలిస్తున్నాయి. తద్వారా సంఘాల్లోని సభ్యులు తమకు తెలిసిన వృత్తి ఆధారంగానే ఉపాధి అవకాశాలు కల్పించుకుంటున్నాయి. ఇంతటితో సరిపెట్టుకోకుండా రెండేళ్లుగా గ్రామ సంఘానికి 80 కుటుంబాలు కచ్చితంగా పేదరికం నుంచి బయటకు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం 'లక్‌పతి దీదీ యోజన' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.



ఇందులో భాగంగా ప్రతీ గ్రామ సంఘంలో 80 మంది ఒకటికన్నా ఎక్కువ ఉపాధి మార్గాలను చేపట్టేలా ప్రోత్సహిస్తున్నారు. తద్వారా గతంలో కన్నా ఇప్పుడు గ్రామ స్థాయిలో సంఘాల ద్వారా మెరుగైన ఉపాధిని పొందుతున్నారు. తద్వారా పేదరికం నుంచి కొంతమేరకైనా తగ్గుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1800లకుపైగా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇవి సమర్థవంతంగా పని చేస్తున్నాయి. బ్యాంకులు కూడా ఒక్కో మండల సమాఖ్యకు కుటీర పరిశ్రమల స్థాపనకు రూ 20 కోట్ల వరకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయి.



గిజిగాళ్ల గూళ్లు.. అదిరెన్..

గిజిగాడుగా పిలుచుకునే బయవీవర్ అనే పిట్ట గూడు నిర్మించుకునే విధానం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. గడ్డిపుల్లలను ఒక్కొక్కటిగా సేకరించి గూడును నిర్మించి అందులో ఆకులను పేర్చుకుంటుంది. ముచ్చటగొలిపే ఆ గూడును పూర్చిచేసేందుకు ఆ పిట్టకు చాలారోజుల సమయం పడుతుంది. ఈ పక్షులు ఒకే చెట్టుకు పదుల సంఖ్యలో గూళ్లను ఏర్పాటు చేసుకుంటాయి. ఇలా హనుమకొండ కాజీపేట దర్గా ఇందిరమ్మ కాలనీలో ఓ చెట్టుపై గిజిగాళ్లు సందడి చేశాయి.

- ఫొటోలు : 'ఆంధ్రజోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, వరంగల్

ఘనంగా వీణ, వాణి పుట్టినరోజు

అవిభక్త కవలలతో కేక్ కట్‌చేయించిన తల్లిదండ్రులు, అధికారులు

దంతాలపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అవిభక్త కవలలు వీణ, వాణీ పుట్టినరోజు వేడుకలను వారి స్వగ్రామమైన మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టిగూడెంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.




వీణ, వాణికి కేక్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

బీరిశెట్టిగూడేనికి చెందిన మారగాని మురళి-నాగలక్ష్మి దంపతుల కుమార్తెలైన వీణ, వాణి ప్రస్తుతం హైదరాబాద్ చైల్డ్‌హోం సంరక్షణలో ఉంటూ సీఏ చదువుతున్నారు. బుధవారం వారి 22వ పుట్టినరోజు కావడంతో హైదరాబాద్ చైల్డ్‌హోం అధికారులు సఫీయా, సోమలక్ష్మి సంరక్షణలో అవిభక్త కవలలను స్వగ్రామానికి తీసుకొచ్చి వేడుకలు నిర్వహించారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, దంతాలపల్లి తహసీల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించిన అనంతరం తిరిగి చైల్డ్‌హోం అధికా రులు వారిని హైదరాబాద్ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చంద్రశేఖర్, ఎంపీడీవో వివేకరామ్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌స్వామి, ఎంపీవో అఫ్సర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించి.. చదువులో రాణించి..

- టీచర్ ఉద్యోగం సాధించిన సింధూజ
- ఆర్థిక ఇబ్బందులను ఇబ్బందులను అధిగమించి కొలువు బాటలో..
- ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో విజయం



తోలెం సింధూజ

కొత్తగూడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఆమెది నిరుపేద కుటుంబం. మూడేళ్ల వయస్సులో తండ్రిని కోల్పోయింది. రెక్కల కష్టాన్ని నమ్ముకున్న తన తల్లి తనపై పెట్టుకున్న నమ్మకానికి 'కొలువు' రూపం ఇచ్చింది. నాన్నలేడన్న బాధను దిగమింగుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి.. తన ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో ఉన్నత విద్యనభ్యసించి.. టీచర్ కొలువు కొట్టేసి ఆదర్శంగా నిలిచింది తోలెం సింధూజ. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఉమ్మడి మండలంలోని పుట్టల భూపతి గ్రామానికి చెందిన తోలెం సారయ్య-రజిత దంపతులకు కుమార్తె సింధూజ, కుమారుడు రఘు ఉన్నారు. సింధూజకు మూడేళ్ల వయసున్నప్పుడు తండ్రి సారయ్య చనిపోవడంతో తల్లి రజిత కూలీ పనులు చేసి ఆమెను చదివించింది. ఇక సింధూజకు పద్నాలుగేళ్ల వయసులో ఉన్నప్పు డు ఆమె తమ్ముడు రఘు అనారోగ్యంతో మృతి చెందాడు. అయినా ఆత్మస్థైర్యం కోల్పోకుండా.. తొలినుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నా.. ఆర్థిక ఇబ్బందులున్నా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. అయితే పదో తరగతిలో ఉన్నప్పుడు కుటుంబ పరిస్థితుల కారణంగా కొన్ని రోజులపాటు సింధూజ చదువు మానేసింది. కానీ ఉత్తమ మార్కులు సాధించే సింధూజ చదువు మానేసిందని తెలుసుకున్న ఉపాధ్యాయుడు వాసం వీరస్వామి ఆమె ఇంటికి వెళ్లి చదువుతోనే భవిష్యత్తు ఉంటుందని కౌన్సెలింగ్ ఇచ్చి చదువువైపు మళ్లించారు. ఆ తర్వాత గంగారంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 2018లో 10వ తరగతి పూర్తిచేసిన సింధూజ 2020లో నర్సంపేటలో త్రివేణి కళాశాలలో ఇంటర్, 2022లో భద్రాచలంలోని ప్రభుత్వ గిరిజన డైట్ కళాశాలలో టీటీసీ పూర్తి చేసింది. ఐటీడీఏ రామయ్య కోచింగ్ సెంటర్‌లో 2023లో మూడునెలలు డీఎస్సీ కోచింగ్ తీసుకుంది. అలా ఉపాధ్యాయుడు వాసం వీరస్వామి.. సింధూజ ఉపాధ్యాయురాలి కొలువు కొట్టే వరకు ఆమెను ప్రోత్సహించారు. కొలువు కొట్టే క్రమంలో సింధూజ ఆయన మార్గదర్శకాలను తూచతప్పకుండా పాటించి విజయం సాధించింది. బుధవారం ఆమె కొత్తగూడ ఉమ్మడి మండలంలోని మర్రిగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు స్వీకరించింది. ఆ గ్రామంలో ఉద్యోగం పొందిన మొదటి యువతిగా సింధూజను గ్రామస్థులు అభినందించారు.

అమ్మవారిని దర్శించుకున్న చీఫ్ విప్

వరంగల్ కల్చరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చారిత్రక భద్రకాళి అమ్మవారిని ప్రభుత్వ చీఫ్ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయానికి వచ్చిన వారికి ఆలయ ప్రధానార్చకుడు శేషు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆది శ్రీనివాస్ దంపతులు వల్లభ గణపతి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు వారికి అమ్మవారి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు

మిద్దె తోట.. ఆరోగ్య పంట

- సేంద్రియ విధానంలో పెంపకంపై నగరవాసుల ఆసక్తి
- ఇంటికి సరిపడా కూరగాయలు మిద్దెతోటలోనే లభ్యం
- పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ ఉత్సాహంగా పెంపకం

ఇంటిపైన తీరొక్క కూరగాయల సాగు

మొక్కల పెంపకం నాకు మక్కువ



హనుమకొండ కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మార్కెట్‌లో ప్రస్తుతం రూ.600పెట్టినా వారానికి సరిపడా కూరగాయలు వచ్చే పరిస్థితి లేదు. రోజురోజుకు పెరుగుతుతున్న జనాభాకు తోడు కూరగాయల ఉత్పత్తి తగ్గుతుండటం, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుండటం ధరల పెరుగుదలకు కారణమవుతోంది. కోతులు, వణ్యప్రాణులు, పక్షులతో ఇబ్బందితోపాటు మార్కెటింగ్ సమస్యలతో రైతులు కూరగాయల సాగుపై దృష్టి పెట్టడం లేదు. వీటికి తోడు చీడపీడల బెడద ఎక్కువవడం వాటిని నియంత్రించేందుకు క్రిమిసంహారక మందులను వినియోగిస్తుండటంతో కూరగాయలు విషపూరితమై ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో చాలా మంది నగర, పట్టణ ప్రజలు సేంద్రియ పద్ధతిలో సాగయ్యే పంట ఉత్పత్తులపై ఆసక్తి చూపుతున్నారు. కొందరైతే మిద్దె, పెరటి తోటలను పెంచుతున్నారు. రసాయన ఎరువులు వాడకుండా వంటింటి వ్యర్థాలను పోగు చేసి సేంద్రియ ఎరువులుగా మార్చి కూరగాయల మొక్కలు పెంచుతున్నారు. అంతర్జాలం వేదికగా చీడపీడల గురించి తెలుసుకుంటూ వాటికి విరుగుడుగా కషాయాలను తయారుచేస్తూ దిగుబడి పొందుతున్నారు. పెరటి, మిద్దె తోటల్లో పనితో వ్యాయామంగా ఉండటంతో పాటు పచ్చని మొక్కల మధ్య గడపడంతో ఉత్సాహంగా ఉంటోందని, పచ్చని స్వచ్ఛమైన గాలి కూడా తమకు అందుతోందని నగరంలో మిద్దెతోటలు సాగుచేస్తున్న వారు పేర్కొంటున్నారు.

పట్టణాల్లో పెరుగుతున్న మిద్దెతోటల సాగు

గతంలో వేళ్లమీద లెక్కపెట్టే విధంగా ఇళ్లపైన కూరగాయలు, పూలమొక్కలు సాగుచేసేవారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల్లో మేడపైన వీటిని పెంచుతున్న సంఖ్య ఇప్పుడు వేలల్లోకి చేరింది. హనుమకొండ, వరంగల్, కాజీపేట పట్టణాల్లో సుమారు 500మందికి పైగా సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2వేలకు పైగా కూరగాయలు, పూలమొక్కలు సాగుచేస్తున్నట్టు సమాచారం. కొందరు పల్లెల్లో ఇంటి ఆవరణలో ధరలు ఎక్కువగా ఉండే వాటిని పండిస్తూ ఇంటి అవరాలకు వాడుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లోని ఇళ్లలో ఈ తరహా పెరటి తోట సంస్కృతి పెరిగితే కూరగాయల పరంగా ఆర్థిక భారం తగ్గుతుంది.

ఎవరైనా పండించొచ్చు..

టమాట, వంకాయ, బీర, దొండ, సొరకాయ, గోరుచిక్కుడు, బెండ లాంటి కూరగాయలు, పాలకూర, చుక్కకూర, గోంగూర, పుదీన, కరివేపాకు, కొత్తిమీర లాంటి ఆకుకూరలు ఇంటి ఆవరణలో, మేడపైన సులభంగా సాగు చేసుకోవచ్చు. వీటిని పెంచడం ఏమంత కష్టం కాదు. ఒక్కసారి మంచి మట్టిని, సేంద్రియ ఎరువులను వాడి విత్తనాలు వేసి అవసరాన్ని బట్టి నీళ్ల అందిస్తే 20 నుండి 30రోజుల వ్యవధిలోనే తాజా కూగరాయలు అందుబాటులోకి వస్తాయి. కొన్ని కొన్ని కుండీల్లో తక్కువ చోటులో పెరిగే మొక్కలు లభ్యమవుతున్నాయి. 60చదరపు అడుగుల నుంచి 100 చదరపు అడుగుల్లో అయితే తీరొక్క కాయగూరలను వేసుకోవడం సులభం.

హైదరాబాద్ తరహాలో జిల్లాల్లో కిట్‌లు అందిస్తే మేలు..

హైదరాబాద్ పట్టణంలో మిద్దెతోటల సాగుకు ప్రభుత్వం నుంచి తోడ్పాటు అందుతోంది. రూ.6వేల విలువైన కిట్‌ను రూ.3వేలకు అందిస్తున్నారు. ఇందులో కొన్ని రకాల విత్తనాలతోపాటు మొక్కల సంచులు, నీళ్లను పోసే పరికరం, సేంద్రియ ఎరువులు, సూచనలు, జాగ్రత్తలపై కరపత్రాలను ఇస్తున్నారు. ఇలాంటి ప్రోత్సాహకాన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వం అందిస్తే ఇళ్లలో కూరగాయల పెంపకం పెరిగే అవకాశం ఉంటుంది.



జన్నపురెడ్డి ఇంద్రారెడ్డి, ప్రశాంత్‌నగర్, హనుమకొండ



పచ్చదనమంటే చాలా ఇష్టపడతా. నగరంలో ఉంటున్నందున ఇంటిపైన గ్రీనరీ ఏర్పరుచుకోవాలన్న ఆలోచన వచ్చింది. కూరగాయలు, పూలమొక్కలు పెంచితే ఇంట్లోకి అవసరంతోపాటు నా అభిరుచికి తగ్గట్టు ఉంటుందని ఇంటిపైన, ఇంటి చుట్టు 70రకాల పూలమొక్కలతో పాటు కూరగాయలైన బీర, సొర, కాకర, పొట్లకాయ, వంకాయ, టమాట, మిర్చితోపాటు తోటకూర, చుక్కకూర, పుదీన, పాలకూర, కొత్తిమీర లాంటివి పెంచుతున్నా.

నీతిచంద్రిక శతకం ఎంతో దోహదపడుతుంది

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



నీతిచంద్రిక శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మురళీనాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో నెలకొన్న రుగ్మతల నిర్మూలన కోసం 'శ్రీవీరభద్ర స్వామి నీతి చంద్రిక-వీరభద్ర శతకం, చందో రహితనీతి పద్యాలు' అనే పుస్తకం ఎంత గానో దోహదపడుతోందని ఎమ్మెల్యే మురళీనా యక్ అన్నారు. మహబూబాబాద్ పద్మశాలి భవన్‌లో బుధవారం ఉమ్మగాని అరుణ్‌కుమార్ అధ్యక్షతన నీతిచంద్రిక శతకం పుస్తకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉపాధ్యాయుడిగా బాణాల వీరయ్య చారి వేలాది మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిది ద్దారని కొనియాడారు. అనంతరం వీరయ్యచారి-వెంకటలక్ష్మీ దంపతులను ఘనంగా సన్మానిం చారు. ప్రతి వ్యక్తి సమాజం పట్ల బాధ్యతగా వ్యవ హరించాలని విశ్రాంత ఆచార్యులు గజ్జెల రామే శ్వరం అన్నారు. ఈ కార్యక్రమంలో శంతన్‌రామ రాజు, చొప్పరి శ్రీనివాస్, ఘైస శ్రీనివాస్, ఘైస నాగయ్య, లక్ష్మణాచారి, నారాయణ, నర్సింహ రెడ్డి, గుర్రపు సత్యనారాయణ, రాంచంద్రయ్య, వెంకటేశ్వర్లు, సుభాని, చంద్రశేఖర్, వజ్రమ్మ, శంకర్, నాగజ్యోతి, స్వాతి, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠదామం ప్రారంభం

మహబూబాబాద్ టౌన్ : మహబూబాబాద్ మునిసిపల్ 5వ వార్డు పరిధి లోని అనంతారంలో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన వైకుంఠదామంను బుధవారం ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతారంలో మాజీ ఎమ్మెల్యే జెన్నారెడ్డి జనార్థన్‌రెడ్డి కుమా రులు డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రె డ్డి, మురళీధర్‌రెడ్డిలు రూ.1.45 కోట్ల విలువ గల 1.30 ఎకరాల భూమిని వైకుంఠదామానికి విరా ళంగా అందించడం అభినందనీయమన్నారు. అనంతారం గ్రామ అభివృద్ధికి కృషి చేసి మోడ ల్‌గా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థల దాతలు, డీసీసీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, కౌన్సిలర్లు కోడి నాగలక్ష్మి, శ్రీనివాస్, పోతురాజు రాజు, నిమ్మల శ్రీను, కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, బండారు వెంకన్న, బండి ఉపేందర్‌రెడ్డి, కొంపెల్లి వెంకటయ్య, వీరునాయక్, బండోజు ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

ఆర్డీవో ఛాంబర్‌లో రైతుల ఆందోళన



ఆర్డీవోతో మాట్లాడుతున్న రైతులు

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : వలిగొండ నుంచి భద్రాచలం వెళ్లే జాతీయ రహదారి 930పి డిజైన్ మొదటి ప్రతిపాదననే కొనసాగించాలని స్థానిక ఆర్డీవో కార్యాలయ ఛాంబర్‌లో మహబూబాబాద్ముని సిపాలిటీ పరిధిలోని రజాలిపేట, సలార్‌తండా రైతులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి ప్రతిపాదన డిజైన్‌నే కొనసాగించాలని, అలైన్‌మెంట్‌ను మార్చడం వల్ల తమ వ్యవసా య భూములు, ఇళ్లను కోల్పోతున్నామని ఆర్డీవో వద్ద రైతులు వాపోయారు. ఈ విషయం తన పరిధిలో లేదని ఆర్డీవో అలివేలు తెలుపడంతో రైతులంతా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు రైతులు తమ గోడును విన్నవించారు. ఈ అంశాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం జరిగే లా చూస్తామని కలెక్టర్ స్పష్టం చేసినట్లు రైతులు తెలిపారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 3 శాతానికి తగ్గించాలి

● గిరిజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరునాయక్



మాట్లాడుతున్న వీరునాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను 10 శాతం నుంచి 3 శాతానికి తగ్గించాలని గిరిజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరు నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో బుధ వారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవే దిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడుశాతం జనాభా ఉన్న అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ రిజ ర్వేషన్ 10 శాతం ఉండడంతో డీఎస్సీ-2024 యందు తరాష్ట్ర వ్యాప్తంగా 3 వేల నుంచి 4 వేల టీచర్ పోస్టులు పొందారని పేర్కొన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు నష్టపోయారని తెలి పారు. కేంద్రప్రభుత్వం కావాలని హుటాహుటిన తెచ్చిన ఈ చట్టంను వెంటనే సవరించాలని కోరారు. నాయకులు భద్రునాయక్, భాస్కర్, రవీందర్, రంగన్న, బిచ్చానాయక్, మల్సూర్, బిక్షం, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, కిరణ్‌కుమార్, వీరస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'రోగుల వివరాలు నమోదు చేయాలి'



మహబూబాబాద్‌లో ప్రైవేట్ ఆస్పత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న వైద్యాధికారులు

నెహ్రూసెంటర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే రోగుల వివరాలను నమోదు చేయాలని మాతాశిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, ప్రోగాం అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లోని రికార్డులను, ఆస్పత్రికి వస్తున్న రోగుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లు, వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలను కచ్చితంగా పాటిం చాలన్నారు. ఫాం-ఎఫ్ రికార్డులను సక్రమంగా ఉండాలని ప్రతినెల 5తేదీలోపు జిల్లా వైద్య ఆరో గ్యశాఖ కార్యాలయానికి పంపించాలని సూచిం చారు. స్కానింగ్ సెంటర్లు ఎట్టి పరిస్థితుల్లో లిం గనిర్ధారణ పరీక్షలు చేయకూడదని, ఎంటీపీ నియమాలకు వ్యతిరేకంగా అబార్షన్‌లు చేయ కూడదని, సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచా లన్నారు. ఆస్పత్రులలో పిల్లల, మాతృమరణాలు సంభవిస్తే వివరాలను వైద్యఆరోగ్యశాఖకు అం దించాలన్నారు. కార్యక్రమంలో కెవి.ప్రసాద్, కెవి. రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పంటల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

● వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాసరావు



వరిపంటను పరిశీలిస్తున్న అజ్మీర శ్రీనివాసరావు

గూడూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పంటల పరిరక్షణ కోసం సస్యరక్షణ చర్యలు చేప ట్టాలని మహబూబాబాద్ వ్యవసాయశాఖ సహా య సంచాలకుడు అజ్మీర శ్రీనివాసరావు సూచిం చారు. కోబల్‌తండాలో బుధవారం వరి, పత్తి, మిర్చి పంటలను ఆయన సందర్శించి, రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితు లను బట్టి మిర్చి పంటలో పైముడత, కిందిముడత, నల్లి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. జిగురు పూసిన పసుపురంగు అట్టాలను ఎకరం విస్తీర్ణంలో 30 చొప్పున అమ ర్చుకోవాలన్నారు. ముడత నివారణ కోసం ఫిప్రోనిల్ లీటర్ నీటికి 2 మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలని సూచిం చారు. కాంప్లెక్స్ ఎరువులు ఈ సమయంలో మోతాదుకు మించి వేయకూడదని స్పష్టం చేశారు. ఆయన వెంట ఏఈవోలు ఆలేఖ్య సుష్మిత, మనోజ్, మధు, వినయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'నాసిరకం విత్తనాలతో నష్టపోయాం'

కురవి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుండ్రాతిమడుగు సొసైటీ పరిధిలోని రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. తాము 1001 విత్తనాలు కోరగా, అవే విత్తనాలు అని జేజేలు దొడ్డురకం విత్తనాలు సొసైటీ అధికారులు ఇచ్చారని రైతులు ఆరోపించారు. తాము నష్టపోయామని గుండ్రాతిమడుగు సొసైటీ ఎదుట ఆందోళన చేపట్టారు. 1001 రకం విత్తనాలు వందరోజుల్లో కోతకు వస్తాయని, జేజేలు 70 రోజులకే కోతకు రావడంతో తమకు నష్టం జరి గిందని రైతులు వాపోయారు. జేజేలు దొడ్డురకంతో దిగుబడి తగ్గడంతో పాటు కోతకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు పేర్కొన్నారు. వ్యవసాయ, సొసైటీ అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కౌన్సిలర్లు సూచించిన వారినే చేర్చాలి

● మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇండ్ల ఎం పిక కమిటీల్లో వార్డు కౌన్సిలర్ సూచించిన వ్యక్తులను కమిటీ సభ్యులుగా నియ మించాలని మునిసిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న కోరారు. ఈ మేరకు స్థాని క మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్‌కు బుధవారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ విధివిధానాలు విస్మరించి ఇందిరమ్మ కమిటీలు వేస్తే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ల డంతో పాటు సరిచేసేంత వరకు పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్థన్, కౌన్సిలర్లు మార్నేని శ్రీదేవిరఘు, గోగుల అనూరాధ, ఫరీద, దాసరి అర్షికరావిష్, సుజాత, స్వాతి, యాళ్ల పుష్పలత, జోత్స్న, ఇందిర పాల్గొన్నారు.

'ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి'

తొర్రూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పం పిణీకి ఏర్పాటు చేస్తున్న గ్రామ కమిటీలను పారదర్శకంగా, రిజర్వేషన్ల ప్రకారం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు అన్నారు. బుధవారం ఎంపీడీవో నర్సింగరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కమిటీలు వేసేప్పుడు గ్రామసభలను నిర్వ హించి రిజర్వేషన్ల ప్రకారం కమిటీలు ఎంపిక చేసి కలెక్టర్‌లకు నివేదిక పంపా లన్నారు. నాయకులు చిన్న అంజయ్య, ప్రమోద్, అంకుష్, వెంకట్ రెడ్డి, వెంకన్న, కిరణ్, రాంమ్మూర్తి, వీరభద్రరావు ఉన్నారు.

● పెద్దవంగర : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 33 ప్రకారం గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కమిటీని ఏర్పాటు చేయా లని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వి.రామచంద్రయ్య శర్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదారుల కమిటీలో గ్రామసభలను నిర్వహించి కమిటీలను ఏర్పా టు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్, ఎంపీడీవోకు వినతిపత్రం అంద జేశారు. బీఆర్ఎస్ నాయకులుశ్రీరాంసుధీర్, దుంపల సమ్మయ్య, పటేల్ నాయక్, రాజేందర్, బాలు, రాజేందర్, జ్ఞానేశ్వరాచారి, గంగాధర్, కుమారస్వామి, అనపురం రవి, సమ్మయ్య, శివరాత్రి సోమనర్సయ్య శ్రీనివాస్, రాము, భిక్షపతి, మహేష్, అనుదీప్, రవి, శంకర్, రవి పాల్గొన్నారు.

గుడ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జెండర్ స్పెషలిస్ట్ అరుణ

చిన్నగూడూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సమర్థ విద్యా నికేతన్ పాఠశాలలో బుధవా రం మహిళా సాధికారత కేం ద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీ య బాలికల దినోత్సవం నిర్వ హించారు. జెండర్ స్పెషలిస్ట్ అరుణ గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. బేటీ బచావో బేటీ పడావో పథకం లక్ష్యాలను వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు హెల్ప్ లైన్ నంబర్స్ 1098, 181, 100, 1930 సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సాధి కారత స్టాఫ్ సౌజన్య, సంధ్యారాణి, ఉపాధ్యాయులు అనిత, శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులను మంజూరు చేయాలి

బీజేపీ రాష్ట్ర నాయకుడు డీఎస్ వెంకన్ననాయక్

చిన్నగూడూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఉగ్గంపల్లి, చిన్నగూడూరు మధ్యఉన్న ఆనకట్ట పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం ఇచ్చినట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు డీఎస్ వెంకన్ననాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో వచ్చిన భారీ వర్షాలకు ఉగ్గంపలి ఆనకట్ట పూర్తిగా దెబ్బతిన్నదని, కుడి, ఎడమ కాల్వలు కొట్టుకుపోవడంతో ఆకేరులో నీరు నిల్వలేకుండా పోతుందని, రైతుల భవిష్యత్ దృష్ట్యా నిర్మాణానికి నిధులు మం జూరు చేసి, త్వరితగతిన పనులు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం గంగమ్మ ఆలయ పునర్నిర్మా ణాన్ని చేపట్టాలని కోరారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

మరిపెడ రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో సూడి పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని ఎల్లంపేటలో చోటు చేసు కుంది. బాధిత రైతు సారంగుల వెంకన్నకు చెందిన పాడిగేదె మేత కోసం పొలం వద్దకు తీసుకవెళ్లాడు. ఇటీవల వీచిన ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఈ క్రమంలో మేతకు వెళ్లిన పాడి గేదె పత్తిచేనులో తెగిపడిన విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగిలింది. దీంతో విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. మృతి చెందిన పాడిగేదె విలువ రూ.90 వేలు ఉంటుందని రైతు బోరునవిలపించాడు. గేదెమృతి చెందడంతో ఉపాధి కోల్పోయానని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

'సమాజ సేవలో భాగస్వాములు కావాలి'



వడ్డకొత్తపల్లిలో నిత్యావసర వస్తువులను అందిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

తొర్రూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పుర స్క రించుకుని లయన్స్ క్లబ్‌ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్య క్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి తాము పండిం చిన పంటలను వృథా చేయకుండా అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించి ప్రతి ఒక్కరికీ అందే విధంగా చూడాలన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో 30 మంది వృద్ధులకు కంటి పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి, ఉచితంగా ఆపరేషన్‌లు చేయించనున్నట్లు తెలిపారు. లయన్స్ సభ్యులు తమ్మి రమేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

● పెద్దవంగర : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమవంతు సహాయసహకారాలు అందించే తత్వాన్ని అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర మండల అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏదునూరి రేణుక అన్నారు. వడ్డెకొత్తపల్లిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల భారీ వర్షాలతో నష్టపోయిన తాటిపాముల రేణుక, మాలోతు సోమల కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు రాపోలు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జునచారి, ముత్తినేని శ్రీనివాస్, సుభాష్, శ్రీనివాస్, ఎడవెల్లి మధుసూదన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

'పథకాల అమలులో విఫలం'

గార్ల, అక్టోబరు 16 (ఆధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని న్యూ డెమోక్రసీ మండల కార్య దర్శి జి.సక్రు ఆరోపించారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని కోరుతూ బుధ వారం న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వ ర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆం దోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార దాహంతో ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించి అధికారం చేపట్టి పదినెలలు కావస్తున్న వాటిని అమలు చేయలేక పోవడం దురదుష్ట కరమన్నారు. ఎ న్నికల హామీలను అమలు చేసే వరకు ప్రజ లు సమీకరించి ప్రజా ఉద్యమాలు చేపడుతా మన్నారు. సీహెచ్.గణేష్, రుక్మారావు, గొళ్ల మాధవరావు, ప్రశాంత్, లాల, చంటి,కృష్ణ సాయి, సర్వయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ప్రమీల

'మహిళల హక్కులపై ఉద్యమించాలి'

తొర్రూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : దేశం ఎంతో అభివృద్ధి చెందు తుందని చెప్తున్న ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులను నియం త్రించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అఖిల భారత ప్రజాతంత్ర మహి ళా సంఘం జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో సంఘం జెండా ఆవిష్కరించి, మహాసభలో మాట్లాడుతూ మహి ళలపై అత్యాచారాలు, దాడులు నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రత్యేకంగా విడుదల చేసిన చట్టాలు ఆచరణకు నోచుకోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీల్లో అర్హులైన మహిళలందరికీ రూ.2500 భృతి ఇవ్వాలన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే హైద్వా రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు రమ, స్వరూప, సునీత, యాకాంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గంగారం, అక్టోబరు 16 : కోమట్లగూడెంలో బుధవారం తహసీల్దార్ రాము ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పా టైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు తక్కువ ధరకు దళారులకు ధాన్యం విక్రయించరాదని అన్నారు. ప్రభుతం సన్న రకా నికి క్వింటాకు మద్దతు ధర రూ.2320 చెల్లించటమే కాకుండా క్వింటాకు ఐదు వందల రూపాయల బోనస్ కూడా ఇస్తుందని ప్రకటించారు. జీసీసీ మేనేజర్ దేవినాయక్, ఈసం స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

ఆశ్రమ స్కూల్ డీటీడబ్ల్యూవో తనిఖీ

దంతాలపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం డీటీడబ్ల్యూవో సైదా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉండే విద్యా ర్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని వార్డెన్‌కు సూచించారు. ఇటీవల ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యం అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు.

మాలధారణలు ప్రారంభం



మాలధారణ చేస్తున్న తాంత్రి విష్ణునారాయణ్‌పొట్టి

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం స్టేషన్‌లోని శ్రీయంత్రయుత ఏకశిల పదునెట్టాంబడి శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి దేవా లయంలో బుధవారం మండల కాల మాలధారణ దీక్షలు ప్రారంభించారు. తొలిరోజు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బూరుగుమళ్ల శివారు రాంజీతండాకు చెందిన నేతావత్ వెంకన్న, బానోత్ ధర్మాతోపాటు 10 మంది, జిల్లాలోని గూడూరు మండలం దామరవంచ నుంచి భూక్య వీరన్న లకు ఆలయ ప్రధాన తాంత్రి విష్ణునారాయణ పొట్టి మాల ధరింపజేశారు. రాష్ట్రంలోనే ఏకశిల పదునెట్టాంబడి ఉన్న ఏకైక ఆలయం కావడంతో ఇక్క డికి అయ్యప్ప మాలధారణ చేసుకునే వారు ప్రత్యేకంగా వస్తుంటారు. ఈ మాలధారణ డిసెంబర్ మొదటి వారం వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ వెల్లడించింది.

'రైతులు సద్వినియోగం చేసుకోవాలి'

కొత్తగూడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఏజెన్సీలోని గిరిజనేతరులకు ప్రభుత్వం సబ్సీడీపై అందిస్తున్న ఆయిల్‌పామ్ మొక్కలను, డ్రిప్‌లను కొత్త గూడ, గంగారం మండలాల్లోని గిరిజనేతర రైతులు సద్వినియోగం చేసుకో వాలని పీసీసీ సభ్యుడు చల్లా నారాయణరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనేతర రైతులకు ఎటువంటి భూమి పట్టాలు లేకున్నా ప్రభుత్వం ఆయిల్‌పామ్ మొక్కలను, డ్రిప్‌లను సబ్సీడీలో ఇస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

పురుగుల మందుల దుకాణాలు తనిఖీ

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను బుధవారం మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు తనిఖీలు నిర్వ హించారు. షాపుల్లోని స్టాక్ రిజిష్టర్లు, స్టాక్‌లను పరిశీలించారు. గోదాంలోని నిల్వలు, రిజిష్టర్లలోని వివరాలతో బ్యాలెన్స్ ఉండాలని, రిజిష్టర్లను రోజు వారీగా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక రైతు వేది కలో ఏవో, ఏఈవోలతో సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట ఎంఏవో బి.వెంకన్న ఉన్నారు.

తాళ్లపూసపల్లిలో రైళ్లు నిలపాలి

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లపూసప ల్లిలో సింగరేణి, పుష్‌పుల్, తదితర ప్యాసింజర్ రైళ్లను నిలపాలని కోరుతూ సీపీఎం నాయకుడు గొడిశాల వెంకన్న ఆధ్వర్యంలో స్టేషన్ మాస్టర్ కోడి సురేష్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో కరోనా సంక్షోభం సమయంలో రైళ్ల హాల్టిం గ్‌ను నిలిపివేసి ఆ తర్వాత పునరుద్ధరణ చేయకుండా రైల్వే శాఖ నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. వెంటనే రైళ్లనునిలిపి ప్రజలకు సౌకర్యం కల్పిం చాలని కోరారు. గ్రామపార్టీ కార్యదర్శి మాద శ్రీనివాస్‌గౌడ్, తులసిమొగ్గ రాజశేఖర్, మండల భిక్షపతి, పొన్నాల ఉపేందర్, వెంకన్న ఉన్నారు.

'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఇఫ్టూ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్, కరపత్రాలను బుధ వారం కేసముద్రం మార్కెట్ ఆవరణలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్లకంటి సూర్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ల విప్లవ పోరాట చరిత్ర ఉన్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ)లో ఇఫ్టూను విలీ నం చేసే కార్యక్రమానికి కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య, జంపాల రాం ప్రసాద్, పెరుమాళ్ల జానకీరాములు, నవీన్, రమేష్, రామస్వామి, వెంక టేష్, మల్లయ్య, బిచ్చు, మంగమ్మ పాల్గొన్నారు.

పాఠశాలల వరకు సరఫరా చేయాలి

నెల్లికుదురు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన బియ్యం పాఠశాలల వరకు సరఫరా చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు యాకయ్య తెలిపారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కె రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎస్ కేంద్రం నుంచి ఆలేరు, నర్సింహులగూడెం, వావిలాల పాఠశాల లకు బియ్యం సరఫరా చేస్తున్నారని మిగతా స్కూళ్లకు నేరుగా సరఫరా చేయకపోవడంతో ప్రధానోపాధ్యాయులు బియ్యం తీసుకరావడానికి ఇబ్బం ది పడుతున్నారని ఆర్థికభారం పడుతుందన్నారు. వెంటనే అన్ని పాఠశాల లకు నేరుగా బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్య దర్శి సంపు శ్రీనివాస్, సంపత్‌రెడ్డి ప్రవీణ్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి

కేసముద్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం నుంచి వెంకట గిరి మీదుగా ఇంటికన్నె వరకు డబుల్ బీటీ రోడ్డును కంకరపోసి వదిలేశా రని, ఈరోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం గ్రామ కార్యదర్శి ముద్రకోల శ్రీను ఆధ్వర్యంలో బుధవారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఆరునెలల క్రితం ఈ రోడ్డు పనులు ప్రారంభించి కంకర పోసి వదిలేశారని, కేసము ద్రం నుంచి వెంకటగిరి, ఇంటికన్నె ఆ్తపై నెక్కొండకు ఇదే మార్గంలో వెళ్లే ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కౌన్సిలర్ల సమక్షంలో నియామకం జరగాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలో వార్డుల్లో జరిగే ఇందిరమ్మ ఇళ్ల కమిటీల నియామకం కౌన్సిలర్ల సమక్షంలో జరగాలని 27వ వార్డు కౌన్సిలర్, మాజీ వైస్‌చైర్మన్ ఎమ్డీ. ఫరీద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ నోముల రవీందర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన విధివిధానా లకు విరుద్ధంగా స్థానిక కౌన్సిలర్లకు సంబంధం లేకుండా కమిటీల ఏర్పాటు జరిగినట్లుగా కన్పిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వార్డుల్లో అధికార పార్టీ నాయకులు కమిటీల పేర్లను రాసి అధికారులకు పంపించడం సరి యైన విధానం కాదన్నారు. వార్డు కౌన్సిలర్ల సమక్షంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి నివేదించాలన్నారు.

ఎన్‌సీఈఆర్‌టీ పోటీలకు బోధన ప్రాజెక్టు ఎంపిక

దక్షిణాది రాష్ట్రాల నుంచి 6ప్రాజెక్టుల్లో ఒకటి పెనుగొండకు



గురునాథరావు

కేసముద్రం, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి) : మహ బూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ జడ్పీ ఉన్నత పాఠశాలలోని భౌతిక, రసాయనశాస్త్ర ఉపాధ్యాయుడు వి.గురునాథరావు రూపొందించిన ప్రాజెక్టు జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) న్యూఢిల్లీ నిర్వహించే జాతీయ స్థాయి ప్రాజెక్టు పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో, హెచ్ఎం కె.యాదగిరి బుధవారం ఇక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యలో, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు అవలంబించే వినూత్న పద్ధతులు, ప్రయోగాలను ప్రోత్సహించడం కోసం ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏటా నిర్వహిస్తారని తెలిపారు. ఈ పోటీల్లో గురునాథరావు సమన్వయకర్తగా రూపొందించిన 'హ్యాండ్స్-ఆన్ ఫిజిక్స్ : ప్రయోగాత్మక స్టెమ్ విద్య ద్వారా విద్యార్థుల అభ్యసనాన్ని శక్తివంతం చేయడం' ప్రాజెక్టు ఎంపికైనట్లు తెలిపారు. ఈపోటీలకు మొదటిదశలో రీజి నల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైసూర్, రెండోదశలో ఎన్‌సీఈఆర్‌టీ మూల్యాంకనం నిర్వహించగా అందులో నెగ్గి జాతీయస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం వివ రించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఆరు ప్రాజెక్టులు ఎంపిక చేయగా, అందులో ఒకటి పెనుగొండ పాఠశాల ప్రాజెక్టు ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టును పాఠశాలలో అమలు చేసి నివేదికను ఎన్‌సీఈఆర్‌టీకి సమర్పి స్తారని తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో రాజేశ్వర్, ఎంఈవోలు గురునా థరావును అభినందించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పట్ల మధు, సూర్యప్ర కాష్, శ్రవణ్, బోనగిరి మధు, పృథ్వీ, పైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూల ఆధ్వర్యంలో బుధవారం భారీర్యాలీ చేపట్టారు. అనంతరం మానుకోట ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అలువేలుకు సదరు డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కళాశాలల ప్రిన్సిపాళ్లు కృష్ణప్రసాద్, వీరన్న, విద్యార్థిసంఘాల బాధ్యులు రాజేష్, వెంకటేష్, వికాస్, మహేష్, విజయ్, చరణ్, అరుణ్ పాల్గొన్నారు.

బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నాం..

రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ (కాకతీయ)ప్రైవేటు కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబా బాద్‌లో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. సదరు బిల్లులు మంజూరు చేయకపోవడంతో యాజమాన్యాలు ఆర్థి కంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకో వాలన్నారు. సమావేశంలో నీలం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి,కిషన్, శివ, రాజిరెడ్డి, వీరన్న, సుధారాణి, పావని, రజిత, రమ్య పాల్గొన్నారు.